• మద్దెలమ్మ తల్లికి బోనం


వెల్లంకిలో బోనాల ఊరేగింపు

రామన్నపేట: మండలంలోని వెల్లంకి, సిరిపురం, బోగారం గ్రామాల్లో మద్దెలమ్మతల్లి బోనాల వేడుకలు వైభవంగా నిర్వహించారు. బోనాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. వెల్లంకిలో పోతరాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.


చౌటుప్పల్‌లో బోనాల ఊరేగింపు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని మరుద్వతి మద్దెలమ్మ దేవాలయంలో శనివారం బోనాల వేడుక నిర్వహించారు. బొడ్రాయి వద్ద మహిళలు ప్రదక్షిణలు చేశారు. మద్దెలమ్మ ఆలయానికి చేరుకుని నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

• పెద్దమ్మ తల్లికి..


అమ్మవారికి బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

బొమ్మలరామారం: మండల కేంద్రంలో శనివారం ముదిరాజ్‌లు పెద్దమ్మ తల్లి బోనాల పండుగ నిర్వహించారు. గుడిబావి చౌరస్తా వద్ద గల పెద్దమ్మ తల్లి ఆలయానికి డప్పు చప్పుళ్లతో మహిళలు బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

• సురమాంబదేవికి..


వడాయిగూడెం గ్రామంలో..

భువనగిరి : మండలంలోని వడాయిగూడెం గ్రామంలో శనివారం బోనాల పండుగ నిర్వహించారు. అలంకరించిన బోనాలతో మహిళలు గ్రామంలోని కంఠమహేశ్వర సురమాంబ దేవి ఆలయానికి ఊరేగింపుగా వెళ్లి నైవేద్యం సమర్పించారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

క్లుప్తంగా

అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

భువనగిరిటౌన్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఈ నెల 8న జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ చౌరస్తాలో నిరసన దీక్ష చేస్తున్న సీపీఎం నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని రజక వృత్తిదారులు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్ శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. శాంతియుతంగా చేస్తున్న దీక్షను పోలీసులు భగ్నం చేయడాన్ని, నాయకుల అరెస్టులపై అభ్యుదయవాదులు, ప్రజాతంత్రవాదులు ఖండించాలని తెలిపారు.

సీపీఎం రాస్తారోకో


నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

సంస్థాన్ నారాయణపురం: బిహార్ రాష్ట్రంలో 65లక్షల ఓట్లు తొలగించారని నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శనివారం సంస్థాన్ నారాయణపురంలో నల్లబ్యాడ్జీలు ధరించి రాస్తారోకో నిర్వహించారు. అనంతరం సీపీఎం కార్యాలయంలో స్థానిక సమస్యలు, తాగు, సాగు నీటిపై పోరుబాటపై సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, దొంతగోని పెద్దులు, శ్రీనివాసాచారి, దోడ యాదిరెడ్డి, దోనూరి నర్సిరెడ్డి, సుర్కంటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, చింతకాయల నర్సింహ, రాములు, జంగయ్య, లాలయ్య, వెంకటేశం, భిక్షం, కృష్ణ, మంగమ్మ, కృష్ణమూర్తి తదితరులున్నారు.

గండి పూడ్చివేత

గుండాల : గుండాల మండలంలో రెండు రోజుల క్రితం కురిసిన వర్షాలకు కొత్త కుంటలోకి నీరు వచ్చి కట్టకు గండి పడింది. నీరు వృథాగా పోతున్నా ఐబీ అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు సొంత ఖర్చులతో జేసీబీతో గండిని పూడ్చివేయించారు. అధికారులు స్పందించి కట్టను పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మోటకొండూర్: మండల కేంద్రానికి చెందిన తాళ్లపల్లి నర్సమ్మ గుండె పోటుతో శుక్రవారం మృతి చెందింది. శనివారం ఆమె అంత్యక్రియలకు సీపీఐ జిల్లా కార్యదర్శి హాజరై బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, గాదెగాని మాణిక్యం ఉన్నారు.

గురుకుల పాఠశాలకు ఫ్యాన్లు, లైట్లు అందజేత

మునుగోడు : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సతీమణి లక్ష్మి జన్మదినం సందర్భంగా నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి తన సొంత డబ్బులు రూ.40వేలతో కొనగోలు చేసిన ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు మునుగోడులోని జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాల విద్యార్థులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థినులు, యువజన కాంగ్రెస్ నాయకులకు రాఖీలు కట్టారు. అంతకు ముందు యువజన నాయకులతో కలసి అంబేడ్కర్ చౌరస్తాలో భారీ కేక్ కట్‌చేసి పలువురికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు పాల్వాయి జితేందర్‌రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు రాముయాదవ్ పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఆరోగ్య ఉపకేంద్రాలు

- నిధుల లేమితో పనులు నిలిపివేసిన కాంట్రాక్టర్లు
- అద్దె భవనాల్లో అరకొర వసతుల నడుమ కొనసాగుతున్న కేంద్రాలు


పాడిచేడులో నిలిచిపోయిన ఆరోగ్య ఉప కేంద్రం భవనం నిర్మాణ పనులు

మోత్కూరు : మోత్కూరు మండలంలోని పాటిమట్ల, పాడిచేడు, అడ్డగూడూరు మండలం కంచనపల్లి గ్రామాల్లో చేపట్టిన ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణ పనులు నిధుల లేమితో అసంపూర్తిగా నిలిచిపోయాయి. కొన్ని చోట్ల కాంట్రాక్టర్లు పనులు ప్రారంభించలేదు. అగ్రిమెంట్ ప్రకారం భవన నిర్మాణ పనులు ఆరు నెలలలోపు పూర్తి చేయాల్సి ఉంది. 15వ ఆర్థిక సంఘం నుంచి ఒక్కో ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణానికి రూ.20 లక్షల చొప్పున ప్రభుత్వం నిధులు కేటాయించింది. పాడిచేడులో 2023 అక్టోబర్‌లో అప్పటి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్, పాటిమట్లలో గత సంవత్సరం మార్చిలో ఎమ్మెల్యే మందుల సామేల్ ఆరోగ్య ఉప కేంద్రం భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. పాడిచేడులో రెండు సంవత్సరాలు, పాటిమట్లలో ఏడాదిన్నర కాలం కావస్తున్నా పనులు పూర్తి కాలేదు. నిధుల లేమితో కాంట్రాక్టర్ పనులు అసంపూర్తిగా వదిలేశారు. ఫ్లోరింగ్ బండలు, కిటికీలు, తలుపులు, ఎలక్ట్రికల్, పెయింటింగ్, టాయిలెట్స్ పనులు మిగిలి పోయాయి. ప్రస్తుతం గ్రామాల్లో అద్దె భవనాల్లో అరకొర వసతుల నడుమ ఆరోగ్య ఉప కేంద్రాలు కొనసాగిస్తున్నారు. గట్టుసింగారం, కోటమర్తి ఆరోగ్య ఉప కేంద్రం భవనాలకు టెండర్ వేసుకొని అగ్రిమెంట్ చేసుకున్న కాంట్రాక్టర్ తనకు వద్దని అధికారులకు మొర పెట్టుకున్నాడు. అసంపూర్తిగా నిలిచిపోయిన భవనాలకు నిధులు మంజూరు చేసి పూర్తి చేయించాలని, పనులు ప్రారంభించని భవనాలను వెంటనే చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయా మండలాల ప్రజలు కోరుతున్నారు.

నిధులు కేటాయించాలి



ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణాల పూర్తికి మరికొన్ని నిధులు కావాలి. నిధులు కేటాయిస్తే విద్యుత్, పెయింటింగ్, మిగిలిన ఇతర పనులు పూర్తవుతాయి. సుమారు రూ.5 లక్షల వరకు అదనంగా నిధులు కేటాయించాలి. జిల్లా అధికారులు స్పందించి నిధులు మంజూరు చేయాలి.

– పేలపూడి మధు, మాజీ సర్పంచ్, పాడిచేడు

భవన నిర్మాణాలు పూర్తి చేయిస్తాం

నిధుల కొరతతో పాటిమట్ల, పాడిచేడు, కంచనపల్లి పంచాయతీ భవనాలు చివరి దశలో ఆగి పోయాయి. నిధులు రాగానే పూర్తి చేయిస్తాం. గట్టుసింగారం, కోటమర్తి కాంట్రాక్టర్ పనులు చేయకుండానే అగ్రిమెంట్ కాలం పూర్తయింది. తిరిగి టెండర్లు పిలుస్తాం.

– మంగులాల్, డిప్యూటీ ఈఈ, పంచాయతీరాజ్, మోత్కూరు

బస్సు సర్వీస్‌ను పునరుద్ధరించాలి


వంకమామిడి గ్రామంలో సంతకాలను సేకరిస్తున్న సీపీఎం నాయకులు

భూదాన్‌పోచంపల్లి: దిల్‌సుఖ్‌నగర్ నుంచి పోచంపల్లి మీదుగా వలిగొండ వరకు రద్దయిన బస్సు సర్వీస్‌ను తిరిగి పునరుద్ధరించాలని కోరుతూ శనివారం సీపీఎం ఆధ్వర్యంలో మండలంలోని వంకమామిడి గ్రామంలో సంతకాల సేకరణ చేపట్టారు. సీపీఎం మండల కార్యదర్శి కోట రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ.. దిల్‌సుఖ్‌నగర్ నుంచి పోచంపల్లి మీదుగా వలిగొండకు నడిచే ఆర్టీసీ బస్సు కరోనా లాక్‌డౌన్ సమయంలో బంద్ అయిందని, అప్పటి నుంచి తిరిగి బస్సును పునరుద్ధరించకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యుడు మంచాల మధు, నాయకులు వాకిటి పద్మారెడ్డి, రాములు, ఆనంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

చౌటుప్పల్ రూరల్: బొమ్మలరామారం, వలిగొండ, రామన్నపేట, మోత్కూరు, సంస్థాన్ నారాయణపురం: కొత్తగా పట్టాపాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని చౌటుప్పల్ మండల వ్యవసాయాధికారి ముత్యాల నాగరాజు, బొమ్మలరామారం మండల వ్యవసాయాధికారి దుర్గేశ్వరి, వలిగొండ మండల వ్యవసాయ అధికారిణి అంజనీదేవి, రామన్నపేట మండల వ్యవసాయాధికారి ఎజాజ్అలీఖాన్, మోత్కూరు మండల వ్యవసాయ అధికారిని కీర్తి, సంస్థాన్ నారాయణపురం ఏఓ వర్షితరెడ్డి శనివారం వేర్వేరు ప్రకటనల్లో కోరారు. మే నుంచి పాస్ బుక్‌లు పొంది బీమా చేసుకోని రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే బీమా చేసుకున్న రైతులు నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. వివరాలకు మండల వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ జిరాక్స్, నామినీ ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో మండల వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

గాయత్రి యజ్ఞం


మోత్కూరులోని మార్కండేశ్వరస్వామి దేవాలయంలో సామూహిక గాయత్రిధారణ చేస్తున్న పద్మశాలీలు

భూదాన్‌పోచంపల్లి: రాఖీపౌర్ణమిని పురస్కరించుకుని భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలో శనివారం శ్రీమార్కండేశ్వరస్వామి దేవాలయంలో గాయత్రి యజ్ఞం నిర్వహించి సామూహిక గాయత్రిధారణ చేశారు. అనంతరం భావనారుషి, భద్రావతీదేవిల కల్యాణం జరిపించారు. శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో శ్రీలక్ష్మి హయగ్రీవస్వామి హోమం, రక్షాబంధనం నిర్వహించారు. భక్తాంజనేయస్వామి దేవాలయంలో యజ్ఞం జరిపించారు. ఆయా కార్యక్రమాల్లో దేవాలయ కమిటీ అధ్యక్షుడు సీత సత్యనారాయణ, భారత ఆంజనేయులు, గుర్రం కృష్ణ, అంకం ఇంజమూరి యాదగిరి, మెరుగు యతీనందం, రాంచంద్రం, కడవేరు వెంకటేశం, కేమ విష్ణు, మిర్యాల వెంకటేశం, అంకం గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

‘గుట్ట’లో గాయత్రిధారణ యజ్ఞం

యాదగిరిగుట్ట: జంధ్యాల పూర్ణిమ, రక్షాబంధనం వేడుకను పురస్కరించుకుని యాదగిరిగుట్ట పట్టణ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో శనివారం మంగళపల్లి పరుశరాములు ఆచార్యులు ఆధ్వర్యంలో మార్కేండయస్వామి పూజ, గాయత్రి ధారణ యజ్ఞం, రక్షాబంధనం వేడుక నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఝెర్రగుంట్ల వెంకటేశ్, ఉపాధ్యాక్షులు మండల శ్రీనివాస్, ఝెర్రగుంట్ల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ధీకొండ వెంకటేష్, సహాయ కార్యదర్శులు ఎక్కలదేవి భాస్కర్, కుసుమ రాజు, కోశాధికారి మెరుగు మధుసూధన్, కార్యవర్గ సభ్యులు గుర్రం వసంత, గోర్ల జ్యోతి, బీమపల్లి లక్ష్మీనారాయణ, మెరుగు అనిల్, వల్లకాటి సురేష్, మిర్యాల కృష్ణ తదితరులున్నారు.

గాయత్రి హోమం

ఆలేరు: ఆలేరు పట్టణంలోని శ్రీమార్కండేయ దేవాలయంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా శనివారం పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో గాయత్రి హోమం నిర్వహించారు. అనంతరం సామూహికంగా జంధ్యాధారణ జరిపించారు.

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో రాఖీ పౌర్ణమి వేడుకలను పురస్కరించుకొని పద్మశాలీల ఆధ్వర్యంలో శనివారం సామూహిక గాయత్రిధారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ భక్త మార్కండేయ ఆలయం, అంగడిబజార్‌లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయాల్లో పద్మశాలీలు రాఖీ జంధ్యాల కార్యక్రమం నిర్వహించారు. భక్త మార్కండేయ స్వామి చిత్రపటానికి పూలమాల వేసి గాయత్రిధారణ, జంధ్యాల పౌర్ణమి, యజ్ఞోపవితధారణ జరిపించారు. ఆయా కార్యక్రమాల్లో అర్చకుడు పారునంది సూరిబాబుశర్మ, మార్కండేయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి పోచం సోమయ్య, ఉపాధ్యక్షుడు లక్ష్మీనర్సయ్య, పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు మహేశ్వరం వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు పోచం భిక్షపతి, కూరపాటి రాములు, నాయకులు కొక్కుల సత్యనారాయణ, వంగరి రాములు, పోచం హరిప్రసాద్, గంజి రాములు, మంచె గోవర్ధన్, గుండు ప్రసాద్, అనబత్తుల వెంకన్న, లక్ష్మణ్, జిల్లా రవీందర్, పోచం నారాయణ, యాదగిరి, అంబదాసు, పోచం శ్రీనివాస్, చిందం శ్రీనివాస్, నల్ల యాదగిరి, నరహరి, ముశం శ్రీనివాస్, హరిప్రసాద్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని పుట్టపాక గ్రామంలో శనివారం సీతారామాంజనేయ, శ్రీమర్కండేశ్వర స్వామి దేవాలయంలో గాయత్రి యజ్ఞం నిర్వహించారు.


పోచంపల్లి మార్కండేశ్వరస్వామి దేవాలయంలో సామూహిక గాయత్రిధారణ

సంతోషిమాత ఆలయంలో కుంభాభిషేకం

భువనగిరి : పట్టణంలోని సంతోషిమాత ఆలయంలో శనివారం రాఖీ పౌర్ణమి, అమ్మవారి జన్మదినం సందర్భంగా అమ్మవారికి పాలాభిషేకం నిర్వహించారు. అదేవిధంగా సామూహిక కుంకుమార్చన, రుద్రహోమం, సామూహిక సువాసిని పూజలు చేశారు. అన్నప్రసాద వితరణ జరిపించారు. మణిశర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు చందుపట్ల వెంకటేశ్వరరావు, భక్తులు పాల్గొన్నారు.

రక్షా బంధనం


వలిగొండ : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి రాఖీ కడుతున్న వాకిటి పద్మ


రామన్నపేట: మంత్రి కోమటిరెడ్డికి రాఖీ కడుతున్న మాజీ ఎంపీటీసీ హర్షిని


యాదగిరిగుట్ట: ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు రాఖీ కడుతున్న ఆలేరు నియోజకవర్గానికి చెందిన మహిళలు



మోత్కూరు : ఎమ్మెల్యేలు ఐలయ్య, మందుల సామేల్‌కు రాఖీ కడుతున్న మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ విమల


భువనగిరిటౌన్: ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి రాఖీ కడుతున్న ఆయన సోదరీమణులు


సోదరుడికి రాఖీ కడుతున్న మాజీ ఎమ్మెల్యే సునీత


మునుగోడు : ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి రాఖీ కడుతున్న ఆయన సోదరీమణులు


యాదగిరిగుట్ట రూరల్: కాచారం గ్రామంలో..


ఆలేరు: ఆలేరు పట్టణంలో తమ్ముడికి రాఖీ కడుతున్న అక్క


రామన్నపేట: మాజీ సర్పంచ్ ఉయ్యాల లక్ష్మీనర్సుకు రాఖీ కడుతున్న కుమార్తె


రామన్నపేట: సోదరుడికి రాఖీ కడుతున్న చిన్నారి


ఆలేరురూరల్: ఆలేరులో తమ్ముళ్లకు రాఖీ కడుతున్న అక్క


అడ్డగూడూరులో..

యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు


ఆలేరులో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండపల్లి మహేష్

బొమ్మలరామారం : మండల కేంద్రంలో శనివారం యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామిడి శ్రావణ్ ప్రసాద్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కత్తి సాయి, ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రఘురామ్ యాదవ్, మాజీ సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్, సాయి, ప్రవీణ్, ప్రకాష్, గాసిరాం, ప్రశాంత్, ప్రేమ్ రెడ్డి, అశోక్, నర్సింహ, హేమంత్, కళ్యాణ్, సాయిరాజ్, నవీన్ పాల్గొన్నారు.

వలిగొండ : యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద శనివారం యువజన కాంగ్రెస్ జెండాను ఆపార్టీ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కుంభం వెంకటపాపి రెడ్డి, బత్తిని వరుణ్ గౌడ్, సయ్యద్, బుగ్గ ఉదయ్ కుమార్, చిన్నపాక నరేందర్, పుసుకూరి లింగ స్వామీ, లోడే శ్రీకాంత్, చిలుగూరి సత్తిరెడ్డి, అయిటిపాముల రవి పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుగ్గ శ్రీనివాస్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని యువజన కాంగ్రెస్ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుణి రఘునాథరాజు, రేగు చంద్రశేఖర్, రేగు రమేష్, భూమండ్ల మహేష్, కొల్లూరి వేణు, కాంబోజు పరుశరాములు, భూమండ్ల బంగారి, పంతంగి ఉదయ్‌గౌడ్, గజరాజు సురేష్(బాబు), బొలగాని గణేష్, బాల్ద శ్రీశైలం పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిత్తార్ల అనిల్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

ఆలేరు: ఆలేరు మండలంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండపల్లి మహేష్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు మంగా కిరణ్ కుమార్, జిల్లా జనరల్ సెక్రెటరీ ఉట్కూరి సురేష్, యూత్ నాయకులు కర్రె అజయ్, పర్రె రమేష్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలో శనివారం యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గ్యార సందీప్ జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధానకార్యదర్శి వెంకటేశ్, యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ చేరాల సుదీర్‌కుమార్, అసెంబ్లీ నియోజకవర్గ వైస్‌ప్రెసిడెంట్ వర్కాల భాను, సెక్రటరీ జినుకల కుమార్, మండల ఉపాధ్యక్షుడు గణేశ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సురేశ్, మహేశ్, పెంట నవీన్, భాను, శ్రీరామ్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు కుక్క అరుణ్, సామల సుధాకర్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు: అడ్డగూడూరు మండల కేంద్రంలో శనివారం యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి సందీప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిండెంట్ రాచకొండ రమేష్, సీనియర్ నాయకులు వల్లంబట్ల రవీందర్ రావు, గూడెపు పాండు, కడారి రమేష్, చెడే మహేందర్, అంబేద్కర్ పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం


మొరిపిరాల రోడ్డులో మూలమలుపు వద్ద ఉన్న పాత వ్యవసాయ బావి

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో మొరిపిరాల రోడ్డులో మూల మలుపు వద్ద వ్యవసాయ బావి ప్రమాదకరంగా ఉంది. మొరిపిరాల, సింగారం, కాల్వపల్లి, చిన్నగూడెం, రేగులకుంట గ్రామాల నుంచి నిత్యం మండల కేంద్రానికి వస్తుంటారు. పాత వ్యవసాయ బావి ప్రమాదకరంగా ఉండటంతో వాహనదారులు తరుచూ ప్రమాదాల బారిన పడుతున్నారు.

అల్లుకున్న నిర్లక్ష్యం


అడ్డగూడూరు శివారులో విద్యుత్ స్తంభాలకు అల్లుకున్న తీగలు

అడ్డగూడూరు: మండల కేంద్రం శివారులోని మానాయికుంట – గట్టుసింగారం రోడ్డు వెంట, అడ్డగూడూరు – కోటమర్తి వెళ్లే రోడ్డులో ఉన్న విద్యుత్ స్తంభాలకు చెట్ల తీగలు అల్లుకుపోయాయి. ఈ మార్గం గుండా వాహనదారులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ఎలాంటి ప్రమాదం జరగక ముందే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి చెట్ల తీగలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.